**ఈ వారం కథ**

ఆడెపు లక్ష్మీపతి

# పద్దు పండ్లు



**అబ్బ ఏమెండ... ఏం తాపం శెట్టు కొమ్మ కాదు గద శిగురాకు సుత ఊగుతలేదు.**

యేగిలి వారంగనే లేశి- పాశి పన్లు శేసుకుని- ముసి ముసి శీకట్లనే బండి గట్టి - తోటకాడికి బొయ్యి- పండ్లు బోసుకుని ఈడి కచ్చేటాల్లకు గింత పొద్దెక్కిపాయె, గుండారం వాగివతల పోలీసోల్లు బండి కడ్డం తిరిగిరి... గీ కాలనీ గేటుకాడి సౌకిదార్లు గేటు తాలం తియ్యకపో యిరి... బలె సతాయించిండ్రు పో.

వారీ కొమిరిగా, ఏమో అనుకున్నవ్‌గని నాలుగ్గంపల పండ్లు- గా గేటుకాణ్నుంచీడికి- నాలుగుసార్లు మోసుక చ్చేటాల్లకు పానమంత నెరివడ్డట్టాయెనేమ్రో. దూప కమ్మరి కొలిమి కాడ కూకున్నట్టు తుక్కు తుక్కుడకబట్టె. బుక్కె డన్ని నీళ్లు దాగత్తె మంచిగుండు ఏణ్ణన్న. ఈ పిలగాడింక రాకపాయె. సైసు... గిరాకత్తాంది.

''మామిడి పండ్లు ఎలా ఇస్తున్నావయ్యా?''

లోకమంత గదే రేటాయె. అగో గా ఆటో రిచ్చ బండ్లా గిన మార్కెట్లగా గడ్డం తుర్కాయన బరాబరే దరకమ్మనే బట్టే- జనం సంచులకొద్ది కొననేబట్టే. గీ కళ్లద్దాల సార్ మళ్ల కొత్తగ దరడ్గుతాండు!- 'పది రూపాలక్కిల'.

''మంచి బంగినపల్లి మామిడి పండ్లు తొమ్మిది రూపా యలక్కిలో చొప్పున ఇస్తున్నారు మార్కెట్లో. ఇవీ అదే ధరా?''

ఇచ్చుంత్రంగున్నది. గవ్వె పండ్లు గని గివ్వి కాదా? అయ్యి గోదారికని హోల్‌సేల్ గోదాములల్ల పటిక పొడి జల్లి జల్లి జల్లిన ముక్కబెట్టిన పండ్లు- కాదు కాయలు, ఆటి రుశితెల్వదా, సప్పగుంటయ్. జనం ఆటి రంగు జూసి బమిసిపోతున్నరు. ''సారూ! ఇవేంటియనుకున్నరు? రానాపురం దర్గా తోట కాయలు- శెట్టుమీది పండ్లు, రసాలు, చెర్కురసాలు, నల్ల రసాలు. మస్తు తియ్యగుంటయ్. ఇగో చెయ్యి జాపు- రసం పిండి జూపిస్త. జరంత నాకు.''

ఇప్లొత్తంగనే బుసబుసమని రసం పొంగుతాంది. కమ్మగ... తియ్యగ... నోట్లె సీళ్ళూర్తానయ్. ఐనా దూప. తలాపున్నె సుయ్యి బెట్టుకుని దూప దూప నె క్రింద బొనుక టొప్పదో నీ అసొంటోడు. రొండు పండ్లు జెప్పు జెప్పు శీకి మూత్తుడుసుకుంటె అయిపాయె. పొద్దుట్నుంచి అంబ ల్లేదు. గంజ బువ్వ లేదు. కొపెడు చాయ్ నీళ్ళన్నా కడు పులో బొయ్యలే. రొండ్లు పండ్లు. ఉహూ... ఒక్క పండు... ఒక్కటే పండు.. ఛట్, మండువలో కూకున్న గౌండ్లోడు కల్దాగుతడా ఏణ్ణన్న? తెల్లటి కల్లు... తెల్లగల్లు... సల్లటి ఈదుళ్లు... రానాపురం కొబ్బరి చెరువు. సల్లటి తియ్యటి కల్లు మాపటికెట్లయితది... ఉడికి ఉడికి సిందీవోడి హోటల్లో పొయ్యిమీది గరం గరం చాయ్. ఇందీ సిన్మా. నాగార్జున పాట. లంబాడీ గజ్జెల సప్పుడు. గుప్పున ఇప్ప పువ్వు సారా. ఎండిన పెంప. గోడకొట్టిన పిడుకకున్నె. డబల్ రొట్టె. ఎండిన జొన్న రొట్టె ఎండుకారం రాత్రికి కలాస్, సింగల్ రొట్టె డబల్ చాయ్, రొట్టె చాయ్.. చాయ్, రొట్టె. పేగుల పెనమ్మీద సుయ్యిమంటున్న రొట్టె... ఆడి దాంక శెయ్యుండుతే మంచిగుండు! అగ్గో పిస్సోడా సోయి దెబ్బలే...దెబ్బరి అమగుంటుతాంది. పిల్లకేసా ముచ్చట పిల్లగాడు మర్శిపోయిండా? బూజాలో నీళ్ళు. కీసల శిల్లర... మూడ్రూపాయల శిల్లర. ఏణ్ణో శిల్లివడ్డది.. ఏడ? ఆ యాదికచ్చె - గుడ్డేలు గులపల్లి శివార్లల్ల పాన్ టేలా దగ్గర... ఓ కూజా బీడీ కట్ట, ఓ అగ్గిపెట్టె. కడుపుల సుర సుర కాల్తున్న బీడి. బీడి మీద బీడి. ఒకటి, రెండు, మూడు... మూడు కింటాల్ల పండ్లు. ఆరు నూర్లు కరారుగ మిగుల్తయన్నడు పీర్ మహమ్మదన్న. పొద్దటిపూట ఈతక ల్లసొంటి సల్లటి, తియ్యటి మాట. నిజంగ మిగుల్తయా? సూడాలవే. ఇపుడైతేకడుపుకాలీ కమీజు కీసా కాలీ, నీళ్ళ కీ సాన్నా...? పిల్లగాడటెపోయె. భద్రం కొడుకో కొడుకో కొమురన్న... ఈ మనిశి ఎండకోర్వది... యాప శెట్టు నీడ చ్చిందో లేదో. అద్సరే... ఏ దరకమ్ముతాంది? తొమ్మిది. ఆకర్కి ఎనిమిది. అంతకంటె తక్కువ లేదు. నాల్గు నూర్లన్నా కీసల నిండద్దా. రాదా రాదా బాయికాడి రాదా బాజలోనీ వొలలో నువు పడకే రాదా...

''రసాలే. రాలీ సీట్. నోడాట్...'' పోకరంగు గళ్ల లంగి మీది తలకాయ ఏతం బొక్కెన తీర్గ నిలువుగ ఉయ్యాల జంపాల...

''నో. సెసాల్టీ ఏమున్నది? రేటు ఎక్కువే. సిచ్స్ రుపీస్ కరెంట్...'' శిల్కులాల్సి మీది బట్ట గుండు మగ్గమ్మీది కండె తీర్గ అటూ ఇటూ...

ఛట్... శక్కర దిని శేదున్నదనే టోల్లు లోకమ్మీను న్నరు. ఈ దొర్సానమ్మ ఏమంటదో. రంగు రంగుల చత్రి కింది సీతమ్మ సీర సొంటి పంతులమ్మ పండ్లను అసన్జూ త్తాంది, కొచ్చెర్వు కట్ట కాల్వల రయ్యి రయ్యిన దిరిగే సంద మాపు కోడిపెల సొంటి కండ్లను శిత్రంగ తిప్పు కుంట...''తొమ్మిది రూపాలకు తక్కువ పడద్దొదరా..''

సూపులు అటొక్కపారి, ఇటొక్కపారి. నిన్ను, పండ్లను. పండ్లను, నిన్ను, దొర్సానమ్మో, నీ పెయి మీది సెంటాసనంతా మామిడి పండ్లకద్దుకపోతాంది. గా అమ్మ మన్సుకు ఏమనిపిస్తాందో- అణ్నే పగ్గం పెట్టు దూరంలో సడుగు మీన్నే నిల్సుని సూత్తాంది. ఓ శేత కాయుగూరల సంచి, మరో శేత పైసల సంచి. పాపం ఎండకు కలిగి పోత దేమో. దగ్గరికన్నత్తలేదు. ఓ తాప పండ్లు, మళ్ళో తాప గడి యారం... ఇప్పుడు టయమెంతాయితాందో? పదా, పద కొకండా? దూప. నోరెండ్కపోబట్టే.

''రేటు తగ్గించవా?''

''చెప్పిన గదమ్మ. తొమ్మిది రూపలక్కిల''

శెట్టు కొమ్మన్నూగుతలేదు. ఎండతడయితే కొర్కాసు తీర్గ కాల్సుక తింటూంది. బుయ్యిమంటూ ఓ కారచ్చి ఆగింది. గుర్రు గుర్రుమనుకుంట రొండు ఇస్కూటర్లు.. ఉడక తడ మళ్లోసారి ఉరికచ్చె. మోటార్ల మీదచ్చిన సార్ల సూపులు సుట్టూ దిరిగే- ఆచ్చర్యంగ, అనుమానంగ, నిమ్మలంగ-

''మామిడిపండ్లు... తోటకాయల్లా ఉన్నయ్. కాని మిచ్చ్‌డ్ వారంటీ... కిలోకు ఏడ్రూపాయలు పెట్టొచ్చు.''

దురిసెన శెట్టు శిక్కని నీడ కింద ఇస్కూటర్ మెత్తటి సీటు మీన్నే కూకుండి శిగిలేటు దాగ్గుంట కడుపుల సల్ల కదులకుండ- సారూ, నీ కడుపు సల్లగుండ- ఏం తిర్ మానం జేత్తివి మా రాజా. సూటు- బూటు- సీటు -జూసు- కాషు- ఇంగిరీసు లొట్ట పీసు మక్కజొన్న పీసు... మడతల్ నల్లని పాలిట్టర్ అంగడో, కాలు కింద పెట్టనోడు, శెమటంటేందో ఎర్కలేనోడు రైతు కట్టానికి కరీదు కట్టనట్టె! దుక్కి దున్ని- ఇత్తనాలు జల్లి- ఏతం పట్టి- నారు పోసి- నీరు బెట్టి- మట్టి బుక్కి- పంట కోసి,

